తడిసిన ధాన్యాన్ని కొనాలి: ఎర్రబెల్లి

పంథినిలో ధాన్యాన్ని పరిశీస్తున్న ఎర్రబెల్లి

ఐనవోలు, మే 21: తడిసిన ధాన్యాన్ని కొనే బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని పంథిని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను వెంటనే, వెంటనే కొనుగోలు చేస్తున్నార లేద అనే విషయం పైన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఇన్ని రోజులు కొనుగోలు చేయకుండా ఉండాలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. రైతులు పండిన వరి ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తామని చేపి మాట మారుస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతు ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో రైతు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల సోములు, గడ్డం రాజ్‌కుమార్, శ్యాం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చివరి శ్వాస ఉన్నంత వరకూ రాస్తూనే ఉంటా..

కేంద్రసాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

నవలను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

పోచమ్మమైదాన్, మే 21: తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ రచనలు చేస్తూనే ఉంటానని ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు. ఆయన సతీమణి అనసూయ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమెతో గడిపిన దాంపత్య జీవితంపై రాసిన 'అనురాగ దీపం' నవలను హనుమకొండ నక్కలగుట్టలోని ఓ ఫంక్షన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహర బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. తన సతీమణి పేరిట నవల రాసినట్లు చెప్పారు. ప్రముఖ సాహితీవేత్త గంట రామిరెడ్డి మాట్లాడుతూ అంపశయ్య నవీన్ తనకున్న గాడమైన స్నేహబంధాన్ని, ప్రేమను ఉద్విగ్న భరితంగా 'అనురాగం దీపం' నవలలో చిత్రీకరించారని కొనియాడారు. ప్రముఖ కవయిత్రి రమాదేవి మాట్లాడుతూ 'అనురాగ దీపం' నవల నవీన్, అనసూయ అన్యోన్య దాంపత్యానికి నిదర్శనమన్నారు. ముందుగా అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లిటరరీ ట్రస్ట్ కార్యదర్శి డి.స్వప్న, అమ్మంగి వేణుగోపాల్, కె.వరలక్ష్మి, అమృతలత, రామ చంద్రమౌళి, పొట్లపల్లి శ్రీనివాసరావు నవీన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

వర్ధన్నపేట/పరకాల, మే 21: రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే డీలర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ హెచ్చరించారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, చెన్నారం, ఉప్పరపల్లి, ఇల్లంద, నల్లబెల్లి, వర్ధన్నపేటలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆమె అధికారులతో కలిసి తనిఖీ చేశారు. వానకాలం సాగు ప్రారంభమవుతున్నందున నిపుణుల సూచనల మేరకు నాణ్యమైన, మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏడీఏ సురేశ్‌కుమార్, అధికారులు సారంగం, కృష్ణారెడ్డి, ఎల్.సాగరిక, ఏఈవోలు ఉన్నారు. అలాగే, పరకాలలోని రైతు వేదికలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ రవిరాజు పాల్గొని మాట్లాడారు. విత్తన వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, ఏఈవోలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన పెద్ది సంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వరరావు, వృత్తి: వ్యాపారం, వయస్సు: 49 సం||లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎస్.వి.ఎన్. రోడ్, వరంగల్ డిస్ట్రిక్ట్ గారు శ్రీ మర్ర కిశోర్‌కుమార్, తండ్రి: సాంబయ్య, వృత్తి: వ్యాపారం, వయస్సు: 36 సం||లు, నివాసం: ఇ.నెం. 10-35, రాఘవపట్నం, వరంగల్ గారికి వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల ఖాళీ స్థలము కలదు. ఇట్టిభూమిని నా క్లయింట్ పెద్ది సంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వర్ రావు, వృత్తి: వ్యాపారం, వయస్సు: 49 సం||లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎస్.వి.ఎన్. రోడ్డు, వరంగల్ డిస్ట్రిక్ట్ గారు విక్రయ దస్తావేజు ఏర్పర్చుకొనైనది. కావున పైన తెలుపబడినటువంటి ఆస్తిపైన ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నచో ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు ఏడు (7) రోజులలోగా తెలుపగలరు. ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు రానిచో నా క్లయింట్ తన పేరు మీద కానీ వారి నామినీ పేరు మీద కానీ రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి: వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల ఖాళీ స్థలము ఈ క్రింది దిగువ తెలిపిన హద్దులలో ఉన్నది. తూర్పు: 15 ఫీట్ల బండ్ల బాట, పడమర: ఎన్. కొండయ్య గారి ఖాళీ స్థలము, ఉత్తరం: కొరె సమ్మయ్య మరియు గట్టుకారి రాజేందర్ గార్ల ఖాళీ స్థలము, దక్షిణం: కామగంటి భాస్కర్ గారి ఖాళీ స్థలము.

తేది. 21-05-2024

ఇట్లు: కొమురవెల్లి కాశీనాథ్ అడ్వకేట్,
ఇ.నెం. 12-7-40, రామన్నపేట, వరంగల్.
Cell: 9885243704

అందుబాటులో విత్తనాలు

కాశీబుగ్గ, మే 21: వరంగల్‌లోని వ్యవసాయ కళాశాలలో వరి విత్తనాలు రైతులకు అందుబాటులోకి ఉన్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం తెలిపారు. కేఎన్ఎం-118 దొడ్డు రకం, పంట కాలం 120 రోజులు, కేఎన్ఎం-1638 సన్న రకం, పంట కాలం 125 రోజులని తెలిపారు. వివరాలకు 9030517236, 9542010230 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

CHANGE OF NAME

G. RADHA D/o G. BHADRAIAH (Old Name) my name changed as VELAGANDULA RADHIKA W/o LATE V. SRIDHAR (Updation Aadhar and DOB: 12-12-1982) D/o G. Bhadraiah (New Name). R/o H.No. 4-5-2, Kothur Road, Hanamkonda Dist. TS.

CHANGE OF NAME

★I, PARAMKUSHAM VYSHNAVI (New Name), Previously called CHATHARAJU VYSHNAVI (Old Name) and R/o H.No. 15-7-191, Ramannapet, Warangal Mandal, Warangal District-506 002. Telangana.State., India and Solemnly Declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నర్సంపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేటరూరల్ : మాదన్నపేటలో..

నర్సంపేటరూరల్ : చిన్నగురిజాలలో..

రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వరంగల్, హనుమకొండ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో స్థానిక నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులకు కరపత్రాలు పంపిణీ చేశారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- నమస్తేతెలంగాణ నెట్‌వర్క్

హనుమకొండ చౌరస్తా: ఎల్బీ కాలేజీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఆత్మకూరు: ప్రచారం చేస్తున్న అర్షం మధుకర్

చెన్నారావుపేట: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గీసుగొండ : బొడ్డుచింతలపల్లిలో

దామెర : ఊరుగొండలో

కరెంట్ షాక్‌తో యువకుడి మృతి

నలుగురికి గాయాలు

జిమ్‌సెంటర్ బోర్డు తొలగిస్తుండగా ప్రమాదం

విజయ్(ఫైల్)

కాజీపేట, మే 21: నిట్ సమీపంలోని జిమ్ సెంటర్‌కు చెందిన బోర్డు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిట్ సమీపంలోని పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న బ్లూ ఫిట్‌నెస్ జిమ్ సెంటర్‌లో దర్గా కాజీపేటకు చెందిన విజయ్(28) అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల గాలి దుమారానికి జిమ్ సెంటర్‌కు చెందిన ఐరన్ బోర్డు ఊడిపోయింది. దాన్ని తొలగించేందుకు విజయ్‌తో పాటు, జిమ్‌కు ట్రైనింగ్‌కు వచ్చిన రాము, విష్ణు, సందీప్ వాచ్‌మెన్‌తో కలిసి ప్రయత్నిస్తుండగా జారి అక్కడే ఉన్న 11కేవీ హైటెన్షన్ వైర్లుకు తాకింది. దీంతో అందరికీ షాక్ కొట్టింది. విజయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. వారిని స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు.

రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

ఖిలావరంగల్, మే 21: జాన్‌పీరీల రైల్వేగేటు వద్ద రైలు కిందపడి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏనుమాముల ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన గుండా యాదగిరి(62) కుమారుడికి ఇటీవల బ్రెయిన్‌కు శస్త్రచికిత్స జరిగింది. అలాగే, ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తన పెద్ద కుమారుడితో కలిసి కాశీబుగ్గ సర్కిల్‌లో పాన్‌షాపు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా పని చేయాల్సి రావడంతో జీవితంపై విరక్తి చెందిన అతడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు

శాయంపేట, మే 21 : ప్రేమ వివాహం చేసుకున్న యువతిని కుటుంబ సభ్యులు కిడ్నాప్ చేయగా భర్త పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఐదుగురుపై కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రమోద్ తెలిపిన ప్రకారం.. మండలంలోని ప్రగతిసింగారానికి చెందిన మునుకుంట్ల తరుణ్, హనుమకొండ పెగడపల్లికి చెందిన బిందు రెండు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇరువర్గాల వారు పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించగా కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. మంగళవారం బిందు తల్లి ఆకుల కవిత, అమ్మమ్మ విజయ, మరో ముగ్గురు ఆటోలో ప్రగతి సింగారానికి వచ్చి బిందును తీసుకెళ్లారు. విషయం తరుణ్‌కు తెలియడంతో శాయంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు బిందును పట్టుకుని భర్తకు అప్పగించారు. ఈ ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎండు గంజాయి పట్టివేత

వర్ధన్నపేట: బైక్‌పై ఎండు గంజాయి తరలిస్తున్న యువకుడిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా అధికారి మురళీధర్, సీఐ స్వరూప కథనం ప్రకారం.. ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అనుమానం వచ్చి పోలీసులు తనిఖీ చేశారు. అతడి వద్ద ఉన్న సంచిని పరిశీలించగా అందులో ఎండు గంజాయికి సంబంధించిన ప్యాకెట్లు లభించాయి. అతడిని సంగెం మండలం ఎల్గూరురంగంపేటకు చెందిన లావుడ్యా వెంకన్నగా గుర్తించి, బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ రమేశ్‌చందర్, ఎస్సై సరిత, వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ పాల్గొన్నారు.

38 పందులు చోరీ

సుబేదారి, మే 21 : సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని 38 పందులు చోరీకి గురయ్యాయి. దీన్‌దయాళ్ నగర్‌కు చెందిన ఎల్లేశ్ తెల్లపందుల ఫామ్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 15న రాత్రి హైదరాబాద్‌కు చెందిన దొంగలు వ్యాన్‌లో వచ్చి ఎల్లేశ్ ఫామ్ నుంచి 38 పందులను చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, కొన్ని పందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

నేడు నెట్‌బాల్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, మే 21: జేఎన్ఎస్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు సీనియర్ నెట్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు నెట్‌బాల్ అసోసియేషన్ వరంగల్ ప్రెసిడెంట్ కందుల సృజన్‌కాంత్, సెక్రటరీ సూర్యరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని, ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజార్టీ అందించాలి

- **నేటి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి**
- **మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మే 21: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యం ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టభద్రులను కోరారు. నర్సంపేటలో మంగళవారం ఆయన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. హామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి సర్కారు విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. రాకేశ్‌రెడ్డి గెలుపు కోరుతూ నర్సంపేటలో బుధవారం ఉదయం 10.30 గంటలకు పద్మశాలీ గార్డెన్స్‌లో సభ నిర్వహిస్తున్నామని, మాజీ మంత్రి కేటీఆర్ హాజరు కానున్నట్లు చెప్పారు. నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు చెందిన పట్టభద్రులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, శేర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దల సభకు గద్దలను పంపొద్దు

- **బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**
- **ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్**


మాట్లాడుతున్న ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్

ఖిలావరంగల్, మే 21: విలువలతో కూడిన పెద్దల సభకు గద్దలను కాకుండా ప్రజలకు సేవ చేసే మనస్తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని పంపించాలని ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్ పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం పట్టభద్రుల ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిట్స్ బిలానీలో చదువుకొని ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న రాకేశ్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఓ యూట్యూబ్ చానల్ పెట్టి బ్లాక్‌మెయిల్ చేస్తున్న చిల్లర, నయవంచకుడు, బ్రోకర్ అయిన మల్లిగానికి టికెట్ ఇచ్చిందని విమర్శించారు. విలువలతో కూడిన పెద్దల సభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పంపిస్తే దేశానికి రాజ్యాంగం అందించిన అంబేద్కర్, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన నెహ్రూ ఆత్మ క్షోభిస్తుందన్నారు. మల్లిగాన్ని గెలిపిస్తే మండలి కాస్త భూతులకు అడ్డాగా మారే ప్రమాదం ఉందన్నారు. గ్రేటర్ వరంగల్‌లో సుమారు 60 వేల ఓట్లు ఉన్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా ప్రయత్నిస్తే రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిత్యం పట్టభద్రుల ఓటర్లను కలిసి రాకేశ్‌రెడ్డికి ఓటు ప్రాధాన్యం ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. బుధవారం జరిగే కేటీఆర్ సభలకు పట్టభద్రులను భారీగా తరలించాలని నాయకులను కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఐదు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. కరీంనగర్ మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్ అని, అలాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ బరిలో ఉన్నప్పుడు 25 ఓటర్లకు ఒక కార్యకర్తను నియమించి భారీ మెజార్టీ అందించామని, అదే స్ఫూర్తితో రాకేశ్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, డాక్టర్ హరిరమాదేవి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ హరిశంకర్, కార్పొరేటర్లు సిద్ధం రాజు, మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, నాయకులు బోగి సురేశ్, వేల్పుగొండ యాకయ్య, సంగరబోయిన ఉమేశ్, కలకొండ అభినాష్, నలిగంటి ప్రేమ్‌సాగర్, చింతం అమర్‌వర్మ, సంగరబోయిన విజయ్, నీలం రాజ్‌కిశోర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


సమావేశంలో మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

హసన్‌పర్తి, మే 21: ప్రజాస్వామ్యం ముసుగులో బ్లాక్‌మెయిల్ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని, ప్రశ్నించే గొంతుక అయిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మానుకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కోరారు. ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణను కాపాడుకోవాలంటే వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, ఒకటో డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, 66 డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, నాయకులు రఘు, నాగరాజు పాల్గొన్నారు. అలాగే, హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించనున్న సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌రావు

సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి

ఐనవోలు: వర్ధన్నపేటలో గురువారం నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఐనవోలు మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలవ్యాప్తంగా సుమారు 300 మంది పట్టభద్రులతో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. సమావేశంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ మోహన్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సోమేశ్వర్‌రావు, ఆత్మ డైరెక్టర్ రాజు, నాయకులు కుమార్, అశోక్, సంపత్‌రావు, చందర్, రాజు, ఏలియా, రాజేంద్రప్రసాద్, ఎస్కే జిందా, సుదర్శన్, సాగర్, సంపత్ పాల్గొన్నారు.

నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, మే 21 : రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. మంగళవారం హైదరాబాద్ తాజ్‌కృష్ణా హోటల్‌లో జరిగిన 'లేక్ ప్రొటెక్షన్ అండ్ రెజువెనేషన్ ఇన్ అర్బన్ ఏరియాస్' వర్క్‌షాపులో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రణాళికా విధి విధానాలపై ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నీటివనరుల పరిరక్షణకు మున్సిపాలిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన ఆర్థిక వనరులను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. సీడీఎంఏ గ్రేటర్ కమిషనర్‌కు జ్ఞాపికను అందచేశారు. మున్సిపల్‌శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, సీడీఎంఏ దివ్యా దేవరాజన్, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, పలు మున్సిపాలిటీ కమిషనర్‌లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో జాగ్రత్తగా ఉండాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మే 21 : ఈ నెల 27న జరగనున్న వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక విధుల్లో సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో ఎన్నికల విధులు నిర్వహించే పీవో, ఏపీవో, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కోసం హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేడీసీలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశామని, ఈ నెల 26న ఉదయం 7 గంటలకు పంపిణీ కేంద్రానికి రావాలని సూచించారు. 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజు సిబ్బంది విధి నిర్వహణ గురించి మాస్టర్ ట్రైనర్లు భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంబాబు, మహేందర్, శ్రీనివాసస్వామి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు డాక్టర్ కే నారాయణ, వెంకటేశ్, తహసీల్దార్లు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

ఈ-సెట్‌లో ఐరా అకాడమీ ప్రభంజనం

వరంగల్, మే 21 : తెలంగాణ ఈసెట్ ఫలితాల్లో నగరంలోని ఐరా అకాడమీ ప్రభంజనం సృష్టించింది. పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. మెకానికల్ విభాగంలో కందికొండ చందు రాష్ట్రస్థాయిలో రెండవ, తెజావత్ సాత్విక్ మూడవ, కొప్పుల అఖిల్ ఆరవ ర్యాంకులు సాధించారు. ఎలక్ట్రికల్ విభాగంలో తాటిపాముల శ్రీవాత్సవ్ రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్, ఎం.రక్షిత 15వ ర్యాంక్ సాధించారు. కంప్యూటర్స్ విభాగంలో ఎన్.దీక్షిత్ రాష్ట్రస్థాయిలో రెండవ, బండారి హేమశ్రీ తొమ్మిదవ ర్యాంక్‌లు సాధించారు. మరో 70 మంది విద్యార్థులు వందలోపు ర్యాంకుల్లో నిలిచినట్లు అకాడమీ డైరెక్టర్ ఎన్ఎస్ రెడ్డి వివరించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

డాక్టర్ పద్మనాభరావుకు స్మారక పురస్కారం

పోచమ్మమైదాన్, మే 21: సహృదయ సాంస్కృతిక సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో సహృదయ అనుబంధ పురస్కార సభను మంగళవారం రాత్రి హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు గిరిజ మనోహర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీహెచ్ఆర్ న్యూఢిల్లీ పూర్వ అధ్యక్షుడు ఆచార్య యెల్లాప్రగడ సుదర్శన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ప్రసారభారతి రిటైర్డ్ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావుకు రాళ్లబండి కవితాప్రసాద్ స్మారక పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్వీఎన్‌చారి, కుందావఝుల కృష్ణమూర్తి, ఎ.జయశంకర్, అక్కెర సదానందచారి, మేకల కేదారి, వేదాంతం శ్రీదేవి, భాస్కర్, చక్రవర్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

సుబేదారి, మే 21: సెల్‌ఫోన్ పోతే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకొని సీఈఐఆర్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న 142 మంది సెల్‌ఫోన్లను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు సీపీ మంగళవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో వాటిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోతే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, పోలీసులకు సమాచారం అందజేస్తే గుర్తిస్తారని తెలిపారు. సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్ రాజు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లంచం తీసుకుని మ్యారేజ్ రుణం మంజూరు

కాజీపేట రైల్వే ఈసీసీఎస్‌పై సోషల్ మీడియాలో చక్కర్లు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పాలకవర్గం

కాజీపేట, మే 21: కాజీపేటలో రైల్వే ఈసీసీఎస్ (ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ), రైల్వే మజ్దూర్ యాజమాన్యం రైల్వే ఎస్ఎస్ఈ (సీనియర్ సెక్షన్ ఇంజినీర్) నుంచి రూ.30వేలు లంచం తీసుకుని మ్యారేజీ రుణం మంజూరు చేశారనే విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఇది అసత్య ప్రచారమని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కాజీపేట రైల్వే ఈసీసీఎస్ పాలకవర్గం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. రైల్వే ఈసీసీఎస్ కో ఆప్షన్ సభ్యుడు దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ కాజీపేట రైల్వే ఈసీసీఎస్‌లో ఎలాంటి అక్రమాలు జరుగలేదన్నారు. ఇలా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో వేదప్రకాశ్, రాజేందర్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బైక్‌ల దొంగ అరెస్టు

పోచమ్మమైదాన్, మే 21 : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ర్టాల్లో బైక్‌లను చోరీ చేస్తున్న దొంగను మట్టెవాడ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. ఏపీలోని గుంటూరు జిల్లా సంగడిగుంటకు చెందిన చాగంటి పవన్ తిరుమలేశ్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడిన అతడు ఆంధ్ర, తెలంగాణ రాష్ర్టాల్లో 30 బైక్‌లను దొంగిలించాడు. పలుసార్లు జైలుకు కూడా వెళ్లివచ్చాడు. ఈ నెల 9న ములుగురోడ్డు ఇండస్ట్రీయల్ ఏరియా వద్ద కామెర ఆనంద్ తన బైక్‌ను సర్వీసింగ్‌కు ఇచ్చేందుకు రావడంతో తిరుమలేశ్ అతడిని పరిచయం చేసుకున్నాడు. బైక్‌ను కొంటున్నానని చెప్పి ట్రయల్ చేసి వస్తానని నమ్మించి ఉడాయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి దొంగను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. అతడి నుంచి రూ.రెండున్నర లక్షల విలువైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వివాహిత ఆత్మహత్య కేసులో ముగ్గురు..

పరకాల, మే 21: వివాహిత ఆత్మహత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీపీ కిశోర్‌కుమార్ తెలిపారు. మండలంలోని పోచారానికి చెందిన జూపాక జ్యోతి అదనపు కట్నం కోసం భర్త, అత్తమామ వేధింపులు తాళలేక ఈనెల 19న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా మృతురాలి భర్త ప్రశాంత్, అత్త అహల్య, మామ రవిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీపీ తెలిపారు. సీఐ రవిరాజు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు దొంగలు..

ఖిలావరంగల్: ప్రభుత్వ స్కూల్‌లో చోరీ చేసిన ముగ్గురిని మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. ఈ నెల 17న కరీమాబాద్ బీరన్నకుంటకు చెందిన ప్లంబర్ పిడికల శివకుమార్, రాంపాక కిరణ్, పసునూరి సాయికుమార్ కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు బ్యాటరీలు, 13 బెంచీలను అపహరించారు. మరుసటి రోజు హెచ్ఎం రావూరి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేసి సొత్తు రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. అలాగే, మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 12 మొబైళ్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించినట్లు చెప్పారు.

కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలన

నెక్కొండ/చెన్నారావుపేట, మే 21 : దీక్షకుంటలో పాఠశాల విద్యార్థుల యూనిఫాం కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని వరంగల్ డీఆర్డీవో కౌసల్యాదేవి మంగళవారం పరిశీలించారు. కుట్టిన యూనిఫాంను ఆమె పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఆర్డీవో రేణుకాదేవి, డీపీఎం దయాకర్, ఏపీఎం శ్రీనివాస్, పీఎస్ భానుప్రసాద్, సీసీలు రవీందర్, మాణిక్యం, శారద, వీవోఏ పోశాల యాకాంబ్రం, వీవో ఓబి లత, మధులత, విమల, క్లాత్ కట్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్, జల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను కౌసల్యాదేవి అధికారులతో కలిసి సందర్శించారు.

ఉపాధిహామీ పనుల్లో వేగం పెంచాలి

పర్వతగిరి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పథకం పనులపై డీఆర్డీవో కౌసల్యాదేవి ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్షించారు. అడిషనల్ డీఆర్డీవో రేణుక, ఎంపీడీవో ఎం.శంకర్, ఏపీవో సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.